# సరికొత్త పాతకథ

చందు సోంబాబు



రూపాదేవి నాకు మామయ్యకూతురు.

అంతకంటే ఓవిధంగా తనకి నేను బావనైనందుకు గర్వపడాలి.

రూప అందంగా వుంటుంది. నాకు సాధారణంగా సన్నగా వుండే అమ్మాయిలంటే ఇష్టం. రూప సన్నగా తీగలా వుంటుంది. అందుకే నా ప్రాణాలన్నీ రూపమీద పెట్టేసుకున్నాను.

రూపకి నాపైన ఎలాంటి అభిప్రాయం వుందో నాకు తెలీదు. కానీ నేనంటే చాలా ఇష్టం. అనిమాత్రం తన మాటలు ద్వారానే తెలుసుకొన్నాను.

నేను జూనియర్ లాయర్ని. ఈమధ్యనే కొత్తగా ప్రాక్టీసుపెట్టాను.

నల్లకోటు వేసుకొని, గౌను మోసుకొని పోతుంటే సుల్తాన్‌బజార్ దగ్గర కనబడింది రూప.

నన్ను చూస్తూనే విరగబడి నవ్వింది.

''హాయ్ షోకు బావా!'' అంటూనూ.

''ఎందుకా నవ్వు?'' అడిగేను.

''ఎందుకా? అచ్చు దొంగలా వున్నావు. కావాలంటే అద్దంలో ఓసారి చూసుకో'' అంటూ తన బ్యాగ్‌లోవున్న మినీ మిర్రర్ని తీసి ఇవ్వబోయింది.

నడిరోడ్డయిపోయింది కానీ లేకపోతే రూప రెండు చెవులూ మెలిపెట్టేవాడిని.

''ఇంతకీ నీ ఊరేగింపెక్కడికి?'' అడిగాను.

''కాలేజీకి'' అంది.

''కాలేజీ నారాయణ గూడా అయితే సుల్తాన్ బజారెందుకొచ్చావ్? నాకు తెలుసు ఏ మార్నింగ్ షోకో చెక్కేస్తున్నావ్. అవునా?'' అన్నాను.

''నువ్వుత్త కుళ్లుమోతబ్బాయ్‌వి బాబు! అయినా నేనెక్కడికెళితే నీకెందుకు?'' కళ్లెగరేస్తూ అంది.

''చూడమ్మామ్మాయ్. ఈవూళ్లో నీకు వరసైనవాడ్ని నేనొక్కడ్నే వున్నాను. నువ్వు కాసేపు 'మిస్' అయితే నేనెక్కడికో తీసుకుపోయానని మామయ్య అంటాడు.''

రూప గడుసుగా నవ్విందప్పుడు.

''కొండముచ్చుతో వాళ్లమ్మాయి ఎక్కడికీ వెళ్లదని నాన్నకి తెలుసులే'' అంది.

''రోడ్డుమీదెంతసేపుగానీ పద తాజ్‌కెళ్లి కాఫీ తాగుదాం'' అన్నాను.

రూప నా పక్కగా నడుస్తూ అంది.

''నీ వేషాలన్నీ నాకు తెలుసు''

ఏంతవరకు తెలుసేమిటి?''

''చేసుకున్న షోకు వుమెన్స్ కాలేజీ అమ్మాయిలకి చూపించడానికి, సుల్తాన్ బజార్లో షికార్లు కొడుతున్నావ్. అలా ఏ తెలిసిన అమ్మాయన్నా కనబడితే ఇలా కాఫీలకి పిలవడం. అంతేనా! నీ పని''

''నీవు తెలిసిన అమ్మాయివి కాదు. మామయ్య కూతురివి'' అన్నాను.

రూప నవ్వింది.

రూప నవ్వితే రత్నాలు రాలతాయి. రూప గొంతులో అమృతం వుంది. తను మాట్లాడితే అమృత వర్షం కురుస్తుంది.

''నువ్వు పెద్ద వేటగాడివని కాలేజీలో పేరుండేదట. అది నాకీమధ్యనే తెలిసింది'' అంది.

''అందుకే లాయర్ని అయ్యాను''

''రోడ్డుమీద తిరగడానికి'' నవ్వింది.

''నన్నుచూస్తే నీకు ఎగతాళి. ఈరోజో బ్రహ్మాండమైన కేసుంది.''

''నువ్వు డిఫెన్స్ లాయరివా?''

''ఔను''

''హతోస్మి!! పాపం ఆ అమాయకుడి

చరిత్ర ఈ వేళతో సరన్నమాట''

''మరీ బరితెగించి పోతున్నావ్. నీ బుగ్గలు సాగదీస్తాను''

''షోకుబావా !''

''ఊఁ...అడుగు''

''నువ్వు కోర్టు లోపలి కంతా వెళ్లావా ఎప్పుడైనా ?''

''వెళ్లాను''

''కోర్టులో ఇంతవరకూ యువరానర్ ఐ ప్రేఫర్ టైం. అనన్నా అడిగేవా ? ...''

రూప నన్ను మరీ ఫుట్‌పాత్ సరుకు క్రింద జమకట్టేస్తోంది.

''డార్లింగ్ ! నీకు తెలీదేమో మా ఊరి ఛైర్మన్‌గారు కూడా లాయరే. ఆయనకి పదిహేనేళ్ల స్టాండింగ్ కూడా వుంది. ఆయనే ఈరోజు వరకూ కోర్టులో 'యువరానర్' అనెరగడు''

''అలాంటప్పుడు నేనెంత అనేగా నువ్వనేది?'' అంది రూప.

బేరర్ వచ్చేడు. రెండు దోశలు ఆర్డరిచ్చి పంపేశాను.

రూపకేసి చూసేను. మినీ మిర్రర్ లో తనని తాను చూసుకొని మురిసి పోతుంది.

రూపని చూస్తే నాకు పిచ్చిపట్టినట్టుగా వుంటుంది. ఆ పిచ్చినుంచి తట్టుకోడానికి నాకు పదిరోజులు పడుతుంది. అందుకే అసలు వాళ్ళింటికి తరుచుగా పోను నేను.

రూపకేసి చూస్తూ కొన్ని గంటలూ, రోజులూ, వారాలూ, నెలలూ, సంవత్సరాలూ, గడిపేయగలను నేను,

''ఏమిటో కాకి చూపు ?''అంది.

''రెండు కళ్లతోనూ చూస్తే దిష్టి తగలుతుందని'' అన్నాను.

దోసెలు తినడం పూర్తయింది. కాఫీలు త్రాగేం. తర్వాత బయటికొచ్చేం. రూప నవ్వుతూ అంది.

''ఇంతకీ దొంగంటే పెద్ద బిగుసుకుపోయేవ్. నీకోటు జేబులో ఏముందో బయటికి తియ్''అంది.

''నా కోటు జేబుసంగతి తర్వాత, ముందు నీ బాగ్ తెరువు'' అన్నాను.

రూప బ్యాగ్ తెరిచి వులిక్కిపడింది తన బాగ్‌లో వున్న రెండు స్టీలు చెంచాలు నిగనిగలాడుతున్నాయి.

''అమ్మో ! గుండెలు తీసిన బంటువి,'' అంది.

నేను నవ్వేను.

''దొంగని ఒక్కడ్ని వేలెత్తి చూపితే, వేలెత్తి చూపిన ఆ మనిషినే దొంగగా నిరూపించగల దీ కోటు''అన్నాను.'

''ఛాల్లే, తెలివి''అంది

''ఇంతకీ నువ్వు మార్నింగ్ షో కేనా ?'' అడిగేను.

''లేదు. నువ్వు కోర్టుకెళ్లడం ఎగ్గొట్టి ఇక్కడ తిరుగుతున్నావని తెలిసి చూసి పోదామని వచ్చేను'' అంది.

అమ్మ నన్ను పోరుపెట్టేస్తోంది. త్వరగా పెళ్లిచేసుకోమని. నాకు రూపంటే ఇష్టం కానీ రూప నాకర్థంకాదు. సరదాగా అల్లరిగా వుంటుందేకానీ నిజంగా నేనంటే తను ఏం అనుకుంటుందో తెలీదు. మాకంటే మామయ్య అన్నివిధాలా ఉన్నవాడు. చూస్తూ చూస్తూ కొత్తగా బోర్డుకట్టిన ప్లీడర్‌కి తన కూతుర్నిస్తాడన్న గ్యారంటీ లేదు.

రూప మనసులో ఏముందో, నేనే తెలుసుకోవాలి. దానికి చిన్న నాటకం ఆడక తప్పదు.

అందుకే అన్నాను,

''దేవి. అని నా ఫ్రెండ్ వస్తానంది తన కోసం వెయిట్ చేస్తున్నాను'' అన్నాను.

రూప మొహంలో రంగులు మారాయి. మూతి విరిచింది.

''నాకు తెలుసు. నువ్వొట్టి రౌడీమేళానివని'' అని వెళ్లబోయింది.

''అదేం వెళ్లిపోతున్నావ్ ?''

''అదెవత్తో వస్తుందన్నావుగా. మీమధ్య దిష్టిబొమ్మలా నేనెందుకూ ?''

విస విస వెళ్లిపోయింది. నేను నవ్వుకున్నాను.

రూపలో జెలసీ కలిగించడమే నా ప్రధాన లక్ష్యం.

నాకుగా నేను బయటపడ్డంకంటే తనే బయటపడేలా చేయాలి.

రెండు రోజులు పూరుకుని, మూడో రోజున ఫోనుచేశాను.

''ఎంతవరకొచ్చింది నీ ఎఫ్ఫేర్?'' అడిగింది.

''ఇంకా పూర్తికాలేదు.''

''సరే. నువ్వోసారి ఇంటికిరా'' అని ఫోను పెట్టేసింది.

రూప చాలా హాట్‌గా వుందని మాత్రం గ్రహించాను. ఆ సాయంత్రం పనిగట్టుకుని మరీ వెళ్లాను.

రూప ఒంటరిగా వుంది. తనముందు కూర్చుంటూ, ''మామయ్య లేడా ?'' అని అడిగాను.

''ఏం మాట్లాడ్డానికి మామయ్యే కావాలా ? నేను పనికిరానా ? అంది విసురుగా.

''అఫ్‌కోర్స్......'' అన్నాను సిగిరెట్ వెలిగిస్తూ.


వెలిగించిన నా సిగిరెట్‌కేసి చూస్తూ అంది.

''ఈ షోకు కూడా మొదలుపెట్టేవన్నమాట''

''నువ్వు నన్ను షోకు బావా అన్నప్పట్నించీ అన్నీ షోగ్గా మొదలెట్టాను. అడపా దడపా మందు కూడా కొట్టేస్తున్నాను''

''మందా?''

''అవును. మందంటేవిస్కీ. దాని తర్వాత మరీ పిచ్చెక్కితే షోగ్గా ఓ పిల్లని వెంటే



**దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం!**



హస్తప్రయోగం, అంగంచిన్నదై అవసరకాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండ. రండి.

డా. దేవర, ఫోన్:551, మార్వాడి గుడివద్ద, తెనాలి, బ్రాంచి: 9-డి, ఈవాజీ స్ట్రీట్, మద్రాసు—17.

## 1975 - ఫలితాలు


మీరు వ్రాస్తున్న వేళ తెల్పుచు ఏదేనా పువ్వు పేరు లేదా అక్షరంపేరు వ్రాతం తెల్పండి. 12 నెలలకు మీ జీవిత ఫలితాలు రు. 5/— లకే **(Rs. 5/– only)** తెల్పబడతాయి.

**"DESTROYER"**

డిస్ట్రాయర్ అసహ్యమైన, అనవసరమైన వెంట్రుకలను 3నిమిషాలలో కుదుళ్ళనుంచి పూర్తిగ తొలగిస్తుంది. తిరిగి రాకుండ నివారిస్తుంది.

డిస్ట్రాయర్ చర్మాన్ని మెత్తగ, మృదువుగ శిశువు చర్మంవలె ఉంచుతుంది. చర్మానికి మంట పుట్టించదు, నిరపాయకరమైనది. వెల బుడ్డి 1కి రు. 3 లు పోస్టేజిఅదనం. పూర్తి కోర్సు 3 బుడ్లు రు. 8—00

**UNITED COMMERCIAL CO,**
**(A. M. W/3/75) Beat No. 32,**
**Ambala Cantt - 133001 (N. I.)**




**లిచెన్‌సా**

**వాడండి**

# సరికొత్త పాతకథ

సుకు తిరగడం" అన్నాను ఆ మాటలని రూప కళ్లలోకి చూసేను. కసి కొట్టొచ్చినట్టుగా కనబడింది. ఇంకా నేనలా మాట్లాడితే ఏడ్చేస్తుందనిపించింది. కానీ నాకు సరదాగా వుంది.

"నువ్విటు రావడం తగ్గించేసరికే అనుకొన్నాను. ఎక్కడో ఏదో భాగవతం మొదలెట్టావని" అంది.

నేను నవ్వేను.

"కోతిలా నవ్వకు. వళ్ళు మండుతోంది" అంది.

"బాగుంది వరస. పిలిచింది దెబ్బలాడ్డానికా ?" అన్నాను.

"లేకపోతే వూళ్ళో వుండి కూడా పరాయివాడిలా...చేస్తావ్. నాన్న నీ వళ్ళు చీరేస్తానని చెప్పమన్నాడు."

"ఏం పాపం! మీ నాన్నంత మంచివాడయిపోయాడు."

"నాకేంతెలుసు. నువ్వే అడుగు" అంటూ లేచి లోపలకెళ్లింది. రెండు క్షణాల తర్వాత కప్పుతో కాఫీ తెచ్చింది.

"తాగు" అంది. కాఫీ తాగుతూ వోరగా చూసేను. రూప నన్ను మింగేశేలా చూస్తోంది.

"ఎఫ్ఫైర్ ఎలావుంది?" అడిగింది.

"ఓ భలే షోగ్గా వుంది. సిటీలో మేం తిరగని చోటంటూ లేదు. మొన్న 'జూ' కెళ్లాం. నిన్న ఇంగ్లీషు సినిమా చూసేం. ఇవాళ గండిపేట పోవాలనుకొన్నాం కానీ నువ్వు రమ్మన్నావని జారివిడిచి ఇటొచ్చేను. రేపు మాత్రం 'శాంతి' లో మాట్నీ కెళుతున్నాం" చెప్పాను.

"ఛీ ఆడది. మరీ దానికి సిగ్గెలాలేదు. ఇలా మరీ బరితెగించిన ఆడదంటే నీకు మాత్రం అసహ్యంగాలేదూ ?"

"అసహ్యం దేనికి ? సిటీలో అసలు గరల్ ఫ్రెండ్ దొరకటమే కష్టం. ఈమధ్యన ఆడవాళ్లకీ స్కేర్సిటీ వస్తోంది. కోటా తగ్గిపోడంతో బోయ్‌ఫ్రెండ్సుకి గర్ల్‌ఫ్రెండ్సు దొరకడంలేదు ' అన్నాను.

రూప అక్కసుగా చూసింది నన్ను.

అంతలో ఫోన్ రింగయింది. రూప రిసీవర్ అందుకొని, "హలో" అంది. అవతల గొంతు వినబడగానే చాలా సంతోషంగా.

"హలో రాజ్!" అంది.

నేనులిక్కిపడ్డాను. రూప చాలా ఉత్సాహంగా మాట్లాడ్తోంది.

"ష్యూర్! రేపు మ్యాట్నీకెళ్దాం. సరిగ్గా రెండుగంటలకి శాంతి థియేటర్‌కొచ్చేస్తాను" అని పెట్టేసింది.

"రాజ్ ఎవరు ?" అడిగేను.

"నా బాయ్‌ఫ్రెండు" అంది రూప తడవుకోకుండాను.

నాక్కోపం మొచ్చింది.

"ఆడపిల్లవి. మగాళ్లతో తిరగడానికి సిగ్గులేదూ. పైగా సినిమాకూడా వెళతావా ?" అన్నాను.

"నా ఇష్టం. నువ్వెవరు నాకు చెప్పడానికి ?" అంది.

అంతే లేచి బయటకొచ్చేశాను.

ఆ రాజుగాడెవడో కనబడితే పీకపిసికి చంపేయాలనివుంది. డర్టీ ఫెలో. నా పాలిటి విలన్‌లా దాపురించాడనుకొన్నాను.

మర్నాడు శాంతి థియేటర్ దగ్గరకెళ్లాను. రూప అప్పటికే అక్కడుంది. నన్ను చూసి మూతి ముడుచుకొంది. టికెట్లయిపోయాయి. రూప చేతిలో మాత్రం రెండు టికెట్లు కనబడుతున్నాయి.

నాకు రోషంగా వుంది. రూప పక్కగా వెళ్లి అన్నాను.

"నువ్విలా రావడం ఏమీ బాగోలేదు ఇంటికెళ్లిపో."

"ఏం నువ్వు రావొచ్చు. ఎవరో దారే పోయేది పిలిస్తే కోతిలా ఇకిలించుకుంటూ వచ్చావు."

"కోతి కోతి కోసమే వస్తుంది. ఇంతకీ ఆ రాజ్‌గాడు రాలేదా?" అడిగేను.

"వచ్చేడు" అంది.

"ఏడి ?" చుట్టూ చూస్తూ అడిగేను.

"తొందరెందుకూ? చూపిస్తాన్లె. అతన్దీ నీలాగే ఏడుపుగొట్టు మొహం" అంది.

ఎవరికోసమొ ఎదురు చూస్తున్నట్టుగా నించున్నాను.

"అదొచ్చిందా?" అడిగింది;

"ఏది?" అడిగాను.

"ఆ దేవి!"

"వచ్చింది"

"ఎక్కడ"

"తొందరెందుకూ ? చూపిస్తాన్లె. దాన్దీ నీలాగే మంచు మొహం" అన్నాను.

### నా. సా. లేడీస్ క్లబ్

నాగార్జునసాగర్ లేడీస్ క్లబ్‌వారు ఏటా నిర్వహించే సాంస్కృతిక ఉత్సవాలలో భాగంగా యీ ఏడు కూడా అనేక నృత్య సంగీత గానాదులు గల కార్యక్రమాలను నిర్వహించారు. క్లబ్ అధ్యక్ష కార్యదర్శినులు శ్రీమతులు శుభాబాల, లలితగార్లు ఎంతో కృషి చేస్తున్నారు. అఖిల భారత స్త్రీల సభలు గుంటూరులో జరిగినప్పుడు నలదమయంతి స్వయంవరం సంగీత రూపకంవేసి యీ క్లబ్‌వారు బహుమతిపొందారుగొన్నారు.

---

ఫస్ట్ బెల్ మ్రోగింది. అంతా లోపలకెళ్లిపోతున్నారు.

"ఏడీ నీ రాజ్‌గాడు ?"

"ఏదీ ఆ దేవి ?"

ఇంకా ఆలస్యం మంచిదికాదనిపించింది.

"నా దేవి నాముందే వుంది. మిస్ రూపాదేవి!" అన్నాను.

రూప వులిక్కిపడింది. కళ్లు పెద్దవి చేసి నావంక చూసింది. ఆ కళ్లల్లో ఒక్కసారిగా దీపాలెలిగాయి. విజయం తనకే లభించినట్టు చూసింది.

"నీ నాటకం నాకు ముందునుంచీ తెలుసు. అందుకే దెబ్బకిదెబ్బ తీశాను. నువ్వు దేనితో పడితే దానితో తిరుగుతుంటే చూసి వూరుకోడానికి నేను వాజమ్మని కాను. యూ ఆర్ ఓన్లీ మై కింగ్" అంది.

రూప ఇంత తెలివైందని నాకు తెలీదు. లాయర్ని నన్నే బోల్తా కొట్టించేసింది.

"చూడు రూపా! నువ్వు 'లా' చదువు. నా దగ్గర జూనియర్‌గా పెట్టుకుంటాను" అన్నాను.

రూపనవ్వింది. నాకు గాలిలో తేలిపోతున్నట్టుగా వుంది.

"షోకు బావా! నువ్వు నా మెళ్ళో తాళి గట్టాలనుకుంటున్నావేమో. నువ్వుకాదు తాళి గట్టేది నీ మెడలోంచి నీకు నేను కడతాను తాళి. బీకేర్‌ఫుల్" అంది రూప.

"థ్యాంక్స్" అన్నాను.

"ఇంకా సినిమా ఏం చూస్తావ్ గానీ ఇంటికిపద" అంది.

"టిక్కట్లు" అన్నాను.

"ఇంత మంది జనంలో నాకు సినిమా బాగోదు. ఎవరికన్నా ఇచ్చేసి ఇంటికి పోదాం ఇంట్లో నాన్నలేడు. అమ్మ వూళ్ళో ఎలాగూ లేదు" నావంక చిలిపిగా చూస్తూ అంది.

రూప అర్థోక్తిగా అన్న ఆ మాటలకి గర్వంగా చూస్తూ తనతోపాటుగాకదిలేను.



## అవీ - ఇవీ - అన్నీ

### ఇన్‌లాండ్ కవర్ కథలు

స్నేహదీపిక అనే యువకులు స్థాపించిన సంస్థవారు "ఇన్‌లాండ్ కవర్‌లపై" కథలను పోటీకి ఆహ్వానిస్తున్నారు. ప్రథమబహుమతి 116 రూపాయలు. వివరాలకు స్నేహదీపిక 12—11—32 రాజారంగయ్యప్పారావు వీధి విజయవాడ—1కి వ్రాయవచ్చును. ముగింపు తేదీ మార్చి 31.

### శ్రీ చంద్రమౌళి తారావళి

శ్రీ కోళ్ళపూడి మల్లిఖార్జున కవి రచించిన "శ్రీ చంద్రమవులి తారావళి మా కార్యాలయం చేరింది." 16 పేజీలు, వెల 30 పైసలు ప్రతులకు రచయిత నిడుబ్రోలు, బాపట్ల తాలూకా, గుంటూరు జిల్లా,

### శ్రీ వెంకటేశప్రభు తారావళి

శ్రీ కోళ్ళపూడి మల్లిఖార్జునకవి రచన "శ్రీవెంకటేశ ప్రభు తారావళి' మా కార్యాలయం చేరినది 14 పేజీలు, వెల 30 పైసలు. ప్రతులను రచయిత నిడుబ్రోలు. బాపట్ల తాలూకా, గుంటూరు జిల్లా.


ఆల్ ప్రూఫు రస్టుహాచీలు. ఎమ్బ్రాయిడరీ చీరలు, టెరికాటన్ లాగులు, షర్టు పీసులు మరియు వులన్ శాలువలు రు 10/-లకే పొందండి. వివరములకు ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి.
(ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులోనే వ్రాయవలయును.)

**AMASS-INDIA,**
**Queen Road, DELHI.**

**అజీర్ణం వల్ల మీరు భయపడుతున్నారా!**

**హ్యూలెట్స్ మిక్స్చర్ తీసుకొని - తిరిగి తినడం ప్రారంభించండి**



సి. జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు 600 002,
కలకత్తా 700 001

SAA/C/H/119

బుక్ సెల్లర్లకు, గ్రంథాలయాలకు, పుస్తకప్రియులకు సాటిలేని సౌకర్యం !

# దక్షిణ భాషా పుస్తక సంస్థ

## మద్రాసు — 10

*సంక్రాంతి 14-1-75* * *ఉగాది 12-4-19..*

శుభాభినందనలతో

మంచి రచనలకు చౌక ధరలకు హెచ్చుమందికి అందించే ఈ ప్రజాహిత సంస్థ వెలువరించిన 125కి పైగా ప్రశస్త తెలుగు పుస్తకాలలో మీరు ఎంచుకొని ఆర్డరిచ్చిన అన్ని పుస్తకాల పైన

**అనుపమానమైన 50% డిస్కౌంటు**

స్టాకులో ఉన్నంతవరకే ఈ సౌకర్యం! త్వరపడండి!

ఉచితంగా లభించే మా కేటలాగు కొరకు వెంటనే వ్రాయండి.

సంక్రాంతి—ఉగాది (పై తేదీల) మధ్య అందిన ఆర్డర్లకే ఈ రాయితీ

**Southern Languages Book trust, Madras 600010**

మెసర్స్ ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు, సికింద్రాబాదు వారివద్దకూడా పుస్తకములు లభించును.